# పోలింగ్‌కు అంతా సిద్ధం



మక్తల్‌లో పోలింగ్ సామగ్రిని సరిచూసుకుంటున్న ఎన్నికల సిబ్బంది

- నియోజకవర్గంలో 284 పోలింగ్ కేంద్రాలు
- ఎన్నికల విధుల్లో పాల్గొననున్న 1,288 మంది ఉద్యోగులు
- పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికల సామగ్రితో కేంద్రాలకు తరలిన సిబ్బంది
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 2,42,245 మంది ఓటర్లు





సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది

మక్తల్ టౌన్, నవంబర్ 29: అసెంబ్లీ ఎన్నికల కోసం నియోజకవర్గంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గంలోని 284 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికల సామగ్రితో తమకు కేటా యించిన పోలింగ్ కేంద్రానికి సిబ్బంది తరలివెళ్లారు. మక్తల్ మినీస్టేడియంలో బుధవారం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మయాక్‌మిట్టల్ ఆధ్వర్యంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎన్నికల సమాగ్రి అందజేయగా వారు రూట్ బస్సుల్లో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. నియోజకవర్గంలో ఎన్నికల విధులకు 1,136 మందిని నియమించగా 152 మంది ఉద్యోగులు రిజర్వులో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలో 9 మం డలాలు మక్తల్, మాగనూర్, ఊట్కూరు, నర్వ, కృష్ణ, అమరచింత, ఆత్మకూర్ ధన్వాడ, మరికల్ మండలాల్లో కలిపి 2, 42,254 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మ హిళా ఓటర్లు 1,22, 849, పురుష ఓటర్లు 1,19,403, ఇతరులు ఇద్దరు ఉన్నారని తెలి

పారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో పీవో , ఏపీవో, ఇద్దరు ఓపీవోలు విధులు నిర్వహిస్తారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 35 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కో రూటుకు ఒక సెక్టోరియల్ ఆఫీసర్‌ను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిందన్నారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతి పోలింగ్ జరు గుతుందన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే రూట్ ఆఫీసర్లతో ఆయా రూట్లకు చెందిన సిబ్బంది తమకు కేటాయించిన వాహనాల్లో ఈవీఎంలను తీసుకు రావాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును విని యోగించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సామాగ్రి, ఈవీఎంల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీలు పర్యవేక్షించారు. ఎ్నకల విధులకు హాజరైన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు వచ్చిన పోలీసు సిబ్బంది



ఈవీఎం, వీవీప్యాట్‌తో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తున్న సిబ్బంది

# కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

ఊట్కూర్, అక్టోబర్ 29 : అసెంబ్లీ ఎన్నికలను సజావుగా జరిపేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గురువారం జరిగే పోలింగ్ సందర్భంగా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఊట్కూర్ మండలంలో మొత్తం 44,272 మంది ఓటర్లు ఉండగా 51 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మహిళా ఓటర్లు 22,452, పురుష ఓటర్లు 21,820 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మండలంలోని పెద్దజట్రంలో దివ్యాంగులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు ఒక డీఎస్పీతో పాటు ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్సైలు 200 మంది ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించినట్లు ఎస్సై గోకరి తెలిపారు.



ఊట్కూర్‌లో పోలీసుల బందోబస్తు

## ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు, నవంబర్ 29: మండలం వ్యాప్తంగా 35 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తాసీల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. మండలం వ్యాప్తంగా 30,563 మంది ఓటర్లు ఉండగా పురుషులు 15,209, మహిళలు 15, 352 మంది ఉన్నారు. పోల్ చిట్టీలు అందలేని వారు పోలింగ్ కేంద్రాల వద్ద బీ ఎల్ఓలు అందుబాటులో ఉంటారన్నారు. గుర్తింపు కార్డుతో వీరిని సంప్రదిస్తే ఓటు హక్కుకు అవకాశం లభిస్తుందన్నారు. బుధవారం సాయంత్రం ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.

## నర్వలో..

నర్వ నవంబర్ 29: మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు గాను 31 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేసినట్లు తాసీల్దార్ మల్లారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమ వు తుందని తెలిపారు. డీఎస్పీ నేతృత్వంలో ఇద్దరు సీఐలు మంద మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించనునట్లు ఏస్సై కురుమయ్య తెలిపారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.144 సెక్షన్ అమలులో ఉందని ప్రతి ఒక్కరు ఇందుకు సహకరించాలని సూచించారు.

## అమరచింతలో..

అమరచింత, నవంబర్ 29: మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో గురువారం నిర్వహించనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజా, ఆయా పోలింగ్ కేంద్రాల పీవో లు తెలిపారు. ఒటు హక్కు వినియో గించుకునే వారు ఓటరు కార్డుతో పాటు బీఎల్వోలు అందజేసిన పోలింగ్ స్లిప్ తీసు కురావాలని సూచించారు.

## పెళ్లి మండపంలా..

మాగనూరు నవంబర్ 29: మండల కేం ద్రంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పెళ్లి మండపంలా ముస్తాబు చేసినట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు. గురువారం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలంలో మొత్తం 25 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి అ వాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలను వెబ్ కెమెరాల నీడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



ఆత్మకూరు: పోలింగ్ కేంద్రంలో సిబ్బంది